నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 15 జనవరి 2023

రైతులకు నగదు ప్రోత్సాహకం అందజేత



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూరు విజయ పాల డెయిరీ ఆధ్వర్యంలో రైతులకు నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. విజయ పాల డెయిలో వచ్చిన లాభాల నేపథ్యంలో 152 మంది రైతులకు లీటర్‌కు నాలుగు రూపాయల చొప్పున నాలుగు నెలలకు సంబంధించిన నగదు ప్రోత్సాహకం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నంద శ్రీనివాస్, రైతులు కనుక చారి, బుచ్చి రాములు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పతంగి విక్రయ సెంటర్ల తనిఖీ



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో పతంగులు అమ్ముతున్న సెంటర్లను శనివారం ఆకస్మికంగా అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట అటవీ క్షేత్రాధికారి ఇక్రముద్దిన్ మాట్లాడుతూ ప్రభుత్వం చైనా మాంజాను నిషేధించిందని, పక్షుల రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకుందని, ఎవరైనా చైనా మంజన్న అమ్ముతున్నారో తనకి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం నూతన కార్యవర్గం

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామ రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నికలు శనివారం రెడ్డి సంఘం భవనంలో జరిగాయి. అధ్యక్షులుగా వల్లపురెడ్డి(పందిళ్ల) రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా రేకులపల్లి (వల్లపురెడ్డి) వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా చౌడుచెర్ల వెంకటరామిరెడ్డి,కార్యదర్శిగా రాంసారపు (వల్లపురెడ్డి)రవీందర్ రెడ్డి,కోశాధికారిగా సూదిరెడ్డి రాంరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గడీవెనుక నారాయణ రెడ్డి,పందిళ్ల మోహన్ రెడ్డి,చింతల వల్లపురెడ్డి బాల్ రెడ్డి, వల్లపురెడ్డి రజినీకర్ రెడ్డి, తుమ్మకోలు మహేందర్ రెడ్డి, మెతుకు రామచంద్ర రెడ్డి, వల్లపురెడ్డి మల్లారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాంరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండ



నవతెలంగాణ-కొండపాక

కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త బాకీ యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసి రూ.3 వేల నగదు 50 కిలోల బియ్యం అందజేశారు.

సంక్రాంతి చిత్రం ఆవిష్కరణ



నవ తెలంగాణ - సిద్దిపేట

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో మకర సంక్రాంతి చిత్రాలను ప్రముఖ అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, గ్రేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం మహమ్మద్ సాధిక్, ఎండి రహీం, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



నవ తెలంగాణ-ములుగు

మామిడియాల గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నానని సర్పంచ్ నాగారాజి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు. పాడి పంటలు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తామన్నారు

వైభోవంగా గోదాదేవి కల్యాణం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మినరసింహస్వామి ఆలయంలో భోగి పండుగ సందర్భంగా శనివారం సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణం వైభోవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు డీ.శ్రీనివాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గజ్వే నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నవ తెలంగాణతో మాట్లాడుతూ భోగి భోగభాగ్యాలతో, సంక్రాంతి సిరి సంపదలతో ప్రజలందరూ కనుమను కనువిందుగా జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, పచ్చని పాడి పంటలు సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అన్నారు.

లచ్చపేట మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల మోడల్ స్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతిలో ప్రవేశాలకు, 7వ నుండి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు ఫిబ్రవరి 15 వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ శనివారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, దివ్యాంగుల విద్యార్థులకు రూ.125, ఓసి విద్యార్థులకు రూ.250 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, 6 నుండి 10 వ తరగతుల విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 8 నుండి ఆన్లైన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

ఘనంగా భోగి పండుగ వేడుకలు





నవతెలంగాణ-నంగునూరు

సంక్రాంతి భోగి సంబరాలు నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువ జామునే లేచి భోగి మంటలు వేశారు. నంగునూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర ఆలయ సమీపంలో భోగిమంటలు వేసి పిల్లలు, పెద్దలు సంబరాలు నిర్వహించారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు తెల్లవారు జామున లేచి ఇంటింటికీ అందమైన ముగ్గులు వేశారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: చిన్నారుల్లో ఐకమత్యాన్ని, క్రీడా స్ఫూర్తిని, పండుగ విశిష్టతను తెలియజేయడం కోసం పతంగులను పంపిణీ చేయడం జరిగిందని 17వ వార్డు బీజేపీ నాయకులు కొత్తపల్లి వేణుగోపాల్ అన్నారు. శనివారం చిన్నారులకు మోడీ, యోగి ఫొటోలు ఉన్న పతంగులను పంపిణీ చేశారు.

నవ తెలంగాణ-మద్దూరు: సంక్రాంతి పండుగ సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగ్గాల మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. బీజేపీ జనగామ నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ శనివారం పోటీలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మద్దూరు ఎస్సై నారాయణ హాజరయ్యారు. కార్యక్రమంలో దాసరి కృష్ణారెడ్డి ,భాను ,అజయ్, గణేష్, భరత్, పవన్, సుకేష్, సుధాకర్, విజయ్, శ్రీకాంత్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేవే సంక్రాంతి రంగవల్లులని దుబ్బాక జెడ్పీటీసీ కడతాల రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం దుబ్బాక మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి సహకారంతో సంక్రాంతి రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సుమారు వందకు పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారు. పోటీలో గెలుపొందిన వారికి జెడ్పిటిసి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి అక్షిత రూ.3016, రెండో బహుమతి కావ్య రూ.2016, మూడో బహుమతి రూ.1016 లతోపాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ టిఫిన్ బాక్సులు అందజేశారు. సర్పంచ్ తీగల మంజుల బాల్ నర్సాగౌడ్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పండరి రాజా లక్ష్మణరావు, బాబు,శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం గట్లమల్యాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి ఆర్థిక సహకారంతో గట్లమల్యాల గ్రామంలో ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో దాదాపుగా 70 మంది ఆడపడుచులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంకు అధ్యక్షులుగా చిలుక వెంకటయ్య వ్యవహరించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, ఆత్మీయ అతిథులుగా మండల ఉపాధ్యక్షులు కర్ణకంటి రేణుక వేణుగోపాల్ చారి, ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి అతిథులుగా మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ళ ఓజల్, ఎడ్ల వెంకట నరసింహారెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి విజేతగా కర్ణ కంటి కళ్యాణి ఐదు తులాల వెండి, రెండవ విజేతగా దొంతి సుకన్య మూడు తులాల వెండి,మూడో విజేతగా కర్ణ కంటి యమునకు రెండు తులాల వెండి,ఉప్పల సంధ్య విజేతలుగా నిలిచారు.పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జిఎంఈఏ పక్షాన బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రంగు వెంకన్న, ఎర్రబాబు, జిఎంఈఏ ప్రధాన కార్యదర్శి తిప్పని రవీందర్, ఆర్థిక కార్యదర్శి మోర గణేష్, సంఘ సభ్యులు వర్కోలు లక్ష్మయ్య, తిప్పని అశోక్, గ్రామస్తులు బంటు బాబు, టి. రవీందర్ పి. మల్లేశం పి. సంపత్, పి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-దుబ్బాక రూరల్: ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జెడ్పీటీసీ కడతల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ముగ్గురు మహిళలు విజేతలుగా నిలిచారు. పోటీల్లో మొదటి బహుమతి గెలుపొందిన విజేతగా అక్షిత రూ.3016, రెండవ బహుమతి గెలుపొందిన విజేతగాకావ్య రూ.2016, మూడో బహుమతి గెలుపొందిన విజేతకు వారు 1016 రూపాయల నగదును అందజేశారు. తదనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మిగతా మహిళలందరికీ టిఫిన్ బాక్సులు అందించారు. కార్యక్రమంలో దుబ్బాక మాజీ ఏఎంసీవైస్ చైర్మన్ పండారీ లక్ష్మన్ రావ్,దుబ్బాక మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు సద్ది రాజి రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బాబు,టీఆర్ఎస్ నాయకులు, బాల్ నర్స్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అన్ని రంగాలలో రాణించాలి



నవతెలంగాణ-మర్కుక్

మహిళ అన్ని రంగాలలో రాణించాలని, మకర సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా కాశిరెడ్డిపల్లిలో జరిగాయని మాజీ జడ్పీటీసీ సింగం సత్తయ్య అన్నారు. శనివారం మండలంలోని కాశిరెడ్డిపల్లి లో మాజీ జడ్పీటీసీ సింగం సత్తయ్య అధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగవల్లుల పోటీలో పాల్గొన్న మహిళలు పోటీపడి వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొన్న మహిళలు ఒకరిని మించి ఒకరు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను స్పృశిస్తూ ప్రకృతి రమణీయతను పర్యావరణాన్ని, పచ్చదనం అందాలను, రంగవల్లుల్లో చూపించి, తమ ముగ్గుల ప్రతిభను ప్రదర్శించారన్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే ముగ్గుల పోటీలు అభినందనీయమన్నారు. మకర సంక్రాంతి పండుగలో అంతరార్థం ఉందని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయంలో ఏర్పడే నూతన క్రాంతి ప్రజల జీవితాల్లో ప్రజల జీవితాల్లో నింపుతుందన్నారు.సర్పంచ్ అప్పాల స్వరూప మల్లేశం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ సంస్కృతిని భావితరానికి అందేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇంటి పెద్దవారు పండగల మూలాలను పిల్లలకు వివరిస్తూ సంస్కృతిని కాపాడాలని సూచించారు. ఈ తరం పిల్లలు ఆధునికత వైపు మొగ్గు చూపుతూ, సంస్కృతి దూరమవుతున్నారన్నారు. రంగవల్లుల పోటీల్లో ప్రధాన బహుమతి పర్యావరణ, ప్రకృతి సంరక్షణ మేళవిస్తూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అద్భుతంగా తన ముగ్గులో చాటి చెప్పిన గ్యారా స్వాతి ప్రథమ బహుమతి మిక్సీగ్రాడర్ ను కైవసం చేసుకున్నారు.ద్వితీయ బహుమతి పొందిన అప్పాల రవళికి, తృతీయ బహుమతి పొందిన డాల్ హేమలత కు ప్రెషర్ కుక్కర్లను అందజేశారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న 48 మంది మహిళలకు టీ బౌల్స్‌ను అందజేశారు. ఉపసర్పంచ్ బట్టు అండాలు,మాజీ సర్పంచ్ వైకుంఠం,వార్డు సభ్యులు, నాయకులు మహిళలు, తదితరులున్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నీ





నవతెలంగాణ కొండపాక

కొండపాక మండలం వెలికట్ట ప్రాథమిక పాఠశాల ఆవరణ లో జరిగిన మల్లారెడ్డి స్మారక వాలీబాల్ టోర్నీ శనివారం ముగిసింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారుల జట్లు పోటీల్లో పాల్గొనగా మర్పడగ జట్టు ప్రథమ స్థానం, లకుడారం జట్టు ద్వితీయ స్థానం పొందింది. మొదటి బహుమతి రూ.పది వేలు, రెండవ బహుమతి రూ.5 వేలు అందజేశారు. మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పాల సాయిరాం, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు యోగ జాతీయ అవార్డు గ్రహీత తోట సతీష్, పీఈటీలు బాబు, ప్రవీణ్, అఖిల్, వేణు, రంగన్న సిద్దిపేట పట్టణ వార్డు కౌన్సిలర్ వరాల కవితా సురేష్, వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎంపీటీసీ చింతల సాయిబాబా గ్రామ సర్పంచ్ అమ్ముల రమేష్ బాబు, సిరిసనగండ్ల సర్పంచ్ గుడెపు లక్ష్మారెడ్డి, ఏమల్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

అంతా నా ఇష్టం

- ఆలయ చైర్మన్ కుర్చీలో బాలుడు
- రాజీనామా చేయాలంటూ పలువురి డిమాండ్
- సరదాగా ఫొటో స్టేటస్ పెట్టుకోవడంతో వివాదం





నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ గీస బిక్షపతి అంతా నా ఇష్టం అన్నట్టు వ్యవహరిస్తున్నారని సీపీఎం, బీజేపీ, సీపీఐ, నాయకులు విమర్శించారు. శనివారం ఆలయ పాలకమండలి సమావేశ మందిరంలో గల చైర్మన్ కుర్చీలో అతని కుమారుడిని ముచ్చట కోసం కూర్చోబెట్టి ఫొటోలు తీశాడు. ఫొటోలను వాట్సప్ స్టేటస్ పెట్టుకోవడంతో విషయం కాస్త వివాదాస్పదమైంది. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ కావడంతో పలు రాజకీయ పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్ మాట్లాడుతూ చైర్మన్ కుర్చీకి కళంకం తెచ్చే విధంగా ఆలయ చైర్మన్ వ్యవహరిస్తున్నాడని, అతనిపై రాష్ట్ర దేవాదాయ కమిషనర్, ఆలయ ఈవో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సనాది భాస్కర్, చెరుకు రమణారెడ్డి మాట్లాడుతూ ఆలయ చైర్మన్ పదవికి ఉన్న విలువ తెలియకుండా వ్యవహరిస్తున్నారని, చైర్మన్ కుర్చీ విలువ తెలియని అతనికి ఆ పదవి ఎందుకని, వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ సభ్యులు అందే అశోక్, కుడిక్యాల బాల మోహన్ మాట్లాడుతూ అధికార పార్టీలో ఉంటే ఏదైనా చెల్లుబాటు అవుతుందా? అని ప్రశ్నించారు. చైర్మన్ పదవిని అడ్డు పెట్టుకుని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాడని, అతడిని చైర్మన్ పదవి నుంచి తొలగించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడతగా ప్రవేశపెట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు వైద్యం అందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షత ప్రభుత్వం చేపట్టనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజాఆరోగ్యం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగులో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దృష్టిలోపం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి, వారికిఅవసరమైన వారికి కంటి అద్దాలు,మందులను ఉచితంగా అందజేస్తుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్పాలత, అంగన్వాడీ టీచర్ లావణ్య, సెక్రటరీ స్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య, గ్రామస్తులు మండల బాలయ్య, శేఖర్, శ్రీనివాస్, పరమేష్, ఖాజా, హరీష్ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగుపై ట్రయల్ రన్

నవతెలంగాణ-తొగుట

18 సంవత్సరాలు నిండి న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రాధాకిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమం ట్రయ ల్ రన్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు.18వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటి స్క్రినింగ్ ప్రారంభమవుతుండని తెలిపారు.మండ ల కేంద్ర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే అందిస్తామని అన్నారు. ట్రైలర్ల క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవి,సూపర్వైజర్ స్వామి, ఏఎన్ఎంలు రజనీ,అనురాధ, సంతోష,ఆశా



కార్యకర్తలు స్వేచ్ఛ, కవిత, లావణ్య, మహేశ్వరి, డీఈవో పుష్పాలత, డాటా ఎంట్రీ ఆపరేటర్ జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా గోదా రంగనాయక కల్యాణం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్‌పేట భూంపల్లి మండలం రామేశ్వరం పల్లి గ్రామంలో వెలసిన శివ కేశవుల క్షేత్రం కూడవెల్లి వేణు గోపాలస్వామి దేవాలయంలో శనివారం గోదా రంగనాయక కల్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి పూజ, హోమం, సుదర్శన హోమము,మహా పూర్ణాహుతి,ధ్వజబలి వంటి కార్యక్రమాల అనంతరం గోదా రంగ నాయకుల కళ్యాణం వైభవంగా జరిగిందని ఆలయ అర్చకులు శేష భట్టార్ శ్రీనివాసాచార్య తెలిపారు.అనంతరం శ్రీరామలింగేశ్వరాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు సాంకేత్ శర్మ చెప్పారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం... మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన చెప్యాలా అబ్జిద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఆసుపత్రికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సొసైటీ నిర్వహణ తీరు అభినందనీయం



నవ తెలంగాణ - సిద్దిపేట

మనం ఏ పని చేసి బతుకుతున్నామనే దానికంటే, ఆ పనిలో ఎంత ఆత్మ గౌర వంగా జీవిస్తున్నమన్నదే ము ఖ్యమని జిల్లా అడిషనల్ కలె క్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు కృషితో నిర్వహిస్తున్న సిద్దిపేట ఆటో క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ నిర్వహణ తీరు అభినందనీయన్నారు. ఆటో కార్మికులకు క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసికోల్లాసం పెంపొందుతుందని తెలిపారు. సిద్దిపేట ఆటో క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో జరుగుతున్న క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీని సొసైటీ గౌరవ అధ్యక్షుడు పాల సాయిరాంతో కలిసి ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆటో కార్మికులతో ఆయన కాసేపు వాలీబాల్ ఆడి ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం పనిలో నిమగ్నమై ఉండే కార్మికులకు ఇలాంటి క్రీడలు ఆటవిడుపు కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ లక్ష్మారెడ్డి , నాయకులు బుచ్చిరెడ్డి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో పండగలు నిర్వహించుకోవాలని కోరారు. ఆయుధ ఆరోగ్యలతో ఉండాలని తెలిపారు.

జాతరకు ముస్తాబైన బండ మల్లన్న ఆలయం

• నేడు బండ మల్లన్న జాతర





నవ తెలంగాణ-మిరు దొడ్డి

మండలంలో ముస్తాబైన బండ మల్లన్న ఆలయం జాతర కోసం ముస్తాబైంది. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి, జంగపల్లి గ్రామాల శివారులో ఉన్న బండ మల్లన్న దేవాలయానికి యుగయుగాల చరిత్ర ఉంది. ఈ దేవాలయం వద్ద ప్రతి ఏటా భక్తులు సంక్రాంతి సందర్భంగా బండ మల్లన్న జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సుమారుగా 120 ఎకరాల విస్తీర్ణంలో 60 గజాల ఎత్తున్న బండపై సాక్షాత్తు కందరుడు ప్రతిరూపమై మల్లికార్జున స్వామిగా అవతరించి ఇక్కడి ప్రజల పాలిట ప్రత్యక్ష దైవంగా అవతరించాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. ఇదే ప్రదేశంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయం, ఎల్లమ్మ దేవాలయం, నాగదేవత, పోచమ్మ దేవాలయాలతోపాటు ఎన్నో దేవతల రూపాలలో వెలిసిన విగ్రహాలు మనకు దర్శనమిస్తాయి. ఇక్కడ డిసెంబర్ చివరి వారంలో బోనాలతో ప్రారంభమయ్యే పండుగ వాతావరణం సంక్రాంతి వరకు కొనసాగుతుంది. సంక్రాంతి రోజున సిద్దిపేట మెదక్ సంగారెడ్డి జిల్లాలోని మరియు అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి, గాజులపల్లి, అల్మాజీపూర్, మల్లుపల్లి గ్రామాలకు చెందిన ఎడ్లబండ్లు ఊరేగింపుగా ఇక్కడి బండపై వెలిసిన ఆలయాల చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేస్తారు. ఆలయ సమీపంలో ఉన్న పుట్టుగుండంలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి మల్లన్న స్వామిని దర్శించుకుంటారు. మల్లన్న ఆలయంలోని పాదుకలతో చెంపలు వేసుకోవడం ద్వారా ఎలాంటి పాపాలైనా హరిస్తాయని ఇక్కడి ప్రజల విశ్వాసం. అనంతరం భక్తులు ఎల్లమ్మ నాగదేవత, అభయాంజనేయ స్వామి, రాజేశ్వర స్వామి, వెంకటేశ్వర స్వామి, పోచమ్మలను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. సంక్రాంతి అనంతరం రెండు రోజుల పాటు వీరారెడ్డిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున జాతర కొనసాగుతుంది. శ్రీ మల్లికార్జున స్వామి సహజసిద్ధంగా సారంగంలాంటి బండ లోపల వెలిసినందున బండ మల్లన్నగా ప్రసిద్ధిగాంచింది. వేల సంవత్సరాల క్రితం ప్రజలను కాపాడానికి శివుడి అంశగా శ్రీ మల్లికార్జున స్వామి వెలిసినట్లు, మల్లన్న చిరు ప్రాయంలో ఇదే బండపై ఆటలు (చిరగోనె) ఆడినట్లు బండపై ఉన్న గుర్తులను బట్టి ప్రజలు ఇప్పటికీ విశ్వసిస్తారు. శ్రీ మల్లికార్జున స్వామి ఈ బండపై ఒక అడుగు, కొమురవెల్లిపై మరో అడుగు వేశాడని ప్రజల నమ్మకం. పాండవులు వనవాసం చేసే సమయంలో కొంతకాలంపాటు ఈ ప్రాంతంలో ఈ బండపై నివసించినట్లు పూర్వీకులు చెప్తున్నారు. ఈ బండపై కొన్ని వేల సంవత్సరాల క్రితం పుష్కలమైన నీళ్లతో పుట్టుగుండం వెలిసింది. ఎండాకాలంలో కూడా ఎండిపోకుండా ప్రతిరోజు సుమారు 3 నుండి 4 గజాల వరకు నీళ్లు ఉండడం ఇక్కడి గుండం ప్రత్యేకత, 10 గజాల లోతు ఉన్న ఈ పుట్టుగుండం సుమారు 50 గజాల ఎత్తైన బండపై ఉన్నది. ఇట్టి గుండంలోని నీళ్లను బోనాలు తీసే భక్తులు వాటర్ బాటిళ్లలో నీళ్లను తీసుకువెళ్లి పంట పొలాల్లో చల్లుకుంటే పంటలు బాగా పండుతాయని ప్రజల నమ్మకం. ఈ బండ మల్లన్నను దర్శించుకోవడానికి మిరుదొడ్డి మండలంతోపాటు దుబ్బాక, సిద్దిపేట, జిల్లా సరిహద్దు ప్రాంతాల నుండే కాకుండా కర్ణాటక, వ మహారాష్ట్ర ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలివస్తారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా బండమల్లన్న జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాతోపాటు వివిధ జిల్లాల



ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యే బంధమల్లన్న జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించి దేవాలయాలను ముస్తాబు చేయడం జరిగింది. ఈనెల 15న బండ మల్లన్న గుట్టపై, 16న వీరారెడ్డిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జాతర కొనసాగనుంది. అదేవిధంగా ప్రతి యేడాది జాతరకు ముందస్తుగా ఒకనెల ముందుగానే వీరారెడ్డిపల్లి గ్రామస్తులు బండమల్లన్న గ గుట్టపై బోనాలు చేసి బండ మల్లన్నకు బోనాలు సమర్పించి వారి మొక్కులను తీర్చుకోవడం అనవాయితీగా వస్తుంది. అదేవిధంగా మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బండమల్లన్న గుట్టపై శివకల్యాణోత్సవంతోపాటు ర రోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన రుద్రారం ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రికెట్ పోటీలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2



సంగారెడ్డి

ఆదివారం 15 జనవరి 2023

దివ్యాంగ అర్చకుడికి స్కూటీ అందజేత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



పటాన్చెరువు నియోజకవర్గంలోని బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు తన సొంత నిధులతో అర్చకుడికి స్కూటీని అందజేశారు. శనివారం వెంకటేశ్వర స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మంత్రి కేటీఆ ర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమ ంలో భాగంగా దేవాలయంలోని దివ్యాంగ అర్చకుడు అనంతయ్యకు స్కూటీని బహుకరించారు. ప్రతీ ఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిం చారు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు తాను ఎప్పుడూ ముందుంటానన్నారు. మున్సిపల్ కౌన్సిలర్, బీరప్ప, కృష్ణ, ఉదయ్ భాస్కర్‌రెడ్డి, స్వామి, శంకర్, శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, సోమ చారి, ఎన్ఎంఆర్‌యు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా భోగి పండుగ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో భోగి మంటలు ఏర్పాటు చేశారు తెలుగుదనానికి, సంస్కృతికి నిర్వచనంగా భోగి మంటలను ఏర్పాటుచేసి ఎంతో ఘనంగా నిర్వహించారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు భోగి మంట వేడుకల్లో పాల్గొన్నారు.



మిత్రుడి జ్ఞాపకార్థం నిత్యావసరకుల పంపిణీ

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన అల్లంకి నరేష్ గుప్తా ఇటీవలే మృతి చెందాడు. కాగా అతని చిన్ననాటి స్నేహితులూ నరేష జ్ఞాపకార్థం శనివారం పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరి మధ్యలో నవ్వుతూ ఉంటూ అతి చిన్న వయసులో మరణించడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

కొన్యాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హత్నూర

కాంగ్రెస్ పార్టీ కొన్యాల గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర నాయకులు సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలంటే యువకులు ముందుండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతీ ఒక్కరూ.. సైనికుల పని చేసి కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా జగ్గంపేట కుమార్, ఉపాధ్యక్షులుగా మల్లేశం, పద్మారావు, ప్రధాన కార్యదర్శులుగా సురేష్, నవీన్, కార్యదర్శులుగా ఆలేందర్ మహిపాల్, కృష్ణ, వెంకటేశం, మల్లేశం, గౌరవ సభ్యులుగా మల్లేశం, వెంకటేశం, ఆంజనేయులు, మహేష్, సురేష్, బిక్షపతి, నరహరి, రాజు, అశోక్, కృష్ణలు ఎన్నికయ్యారు.

సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలి



నవతెలంగాణ-పుల్కల్

సంక్రాంతి పండుగను ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు అఖిల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ముందుగా మండల ప్రజలకు అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపా రు. సూర్యుడు ధనిరాశిని వీడి మకర రాశిలోకి ప్రవేశించి శుక్రుడు మకర సంక్రాం తి ప్రారంభమయ్యే రోజు కూడా పశువులను పూజించి వాటి ప్రాముఖ్యతను గుర్తు చేసుకునే రోజు కనుమ అన్నారు. హరిదాసు కీర్తనలు పగటి వేషగాళ్లు గంగిరె ద్దులతో ప్రతీ గడప గడప తిరుగుతూ పలు విన్యాసాలు చేస్తారన్నారు. కావున ఇట్టి సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జరుపు పోవాలన్నారు. అఖిల్, ఏజ్ మధు వరుణ్, అశ్విత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-నారాయణఖేడ్

రోడ్డు దాటుతున్న ఓ మహిళను బొలెరో వాహనం బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రివద్ద శనివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాం తాండాకు చెందిన సోని బాయి(40) పని నిమిత్తం శనివారం రోజున ఖేడ్ పట్టణానికి వచ్చింది. అయితే పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద రోడ్డు దాటుతుండగా బొలెరో వాహనం ఆమెను బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా సోనిబాయి భర్త శామ్య నాయక్ ఇటీవలే మృతి చెందారు. దంపతులిద్దరి మృతితో వారి ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలారు.



ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామీల కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గల తిరుమల స్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని గోదాదేవి రంగనాథ స్వామిల కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్ ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రతీయేడు ధనుర్మాస నెలలో గోదాదేవి రంగనాథ్ స్వామిల కళ్యాణం మహోత్సవం జరుపుతారన్నారు. గోదాదేవి రంగనాథ్ స్వామిలా కృపా కటాక్షాలు మండల ప్రజలపై చూపాలని స్వామివారిని వేడు కున్నట్టు తెలిపారు. పాడిపంటలతో అష్టఐశ్వర్యాలతో మండల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని వేడుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పండితులు వాసు, జిల్లా రైతు సమన్వయ సమితి మెంబర్ భాస్కరరావు, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి , బాజే తిరుమలయ్య , బచ్చు రాజు పల్లి మల్లేశం, నాయిని వెంకటేశం, పందిరి భూమయ్య , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ప్లాస్టిక్..



- పత్తాలేని నిషేధం
- యథేచ్ఛగా వినియోగం
- తీవ్రమవుతున్న పర్యావరణ కాలుష్యం
- పెద్దఎత్తున మూగజీవాల మృత్యువాత

నవతెలంగాణ-వట్‌పల్లి



ఎన్ని నిబంధనలు తీసుకువచ్చినా.. ప్లాస్టిక్ భూతం మాత్రం నియంత్రణ కావట్లేదు. నిత్యం జీవితంలో చాలామంది ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్‌ను వినియోగిస్తూనే ఉన్నారు. ఈ విచ్చలవిడి వినియోగంతో పర్యావరణం పూర్తిగా కాలుష్యమవుతున్నదని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నా.. వాటి వినియోగం మాత్రం తగ్గట్లేదు. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేదించి నప్పటికీ.. దాని అమలు మాత్రం ఆశాజనకంగా లేదు. దీంతో అటు కాలుష్యంతోపాటు.. చెత్తకుప్పలపై, రోడ్లమీద విచ్చలవిడిగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను తిని అనేక మూగ జీవులు మృత్యువాత కూడా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొటేందుకు అందరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిషేదాన్ని పాటించాలి.

ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనార్థాలపై ఆరునెలల క్రితం వట్‌పల్లి రైతువేదికలో పెస్టిసైడ్ వ్యాపారులు, కిరాణా దుకాణదారులు, హెూటల్ నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ దుష్పలితాలను అధికారులు వివరించారు. ప్లాస్టిక్ కవర్లను, టీ కప్పులను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకుండా స్వచ్ఛందంగా కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదిస్తూ తీర్మాణాలు సైతం చేశారు. అందరం చేయి చేయి కలిపి మండలంలో ప్లాస్టిక్ భూతాన్ని పారదోలుదామని నిర్ణయాలు తీసుకున్నారు. ఒక 15 రోజుల వరకు ప్లాస్టిక్ కవర్లను ఎవరూ వినియోగించలేదు. అనంతరం మెల్ల



మెల్లగా మళ్లీ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రారంభించారు. అదికాస్త తిరగి యథాస్థానానికి వచ్చింది. అధికారులు చర్యలు తీసుకోకుండా మాటలకే పరిమితం కావడంతో.. మళ్లీ ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే కొందరు ప్లాస్టిక్ వాడుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే.. మిగిలిన వారు కూడా తిరిగి ప్రారంభించారని ఆరోపిస్తున్నారు. కొందరి పట్ల సానుకూలత మరికొందరి పట్ల నిషేధం అమలు చేయాలంటే ఎలా కుదురుతుందని కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు. కూరగాయల వ్యాపారుల పట్ల నిషేధాలు విధించాలని వస్త్ర దుకాణాల్లో, కిరాణాల్లో, స్వీట్ హౌస్‌ల్లో, టీ పాయింట్ల వద్ద ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా తుంగలో తొక్కుతున్నారన్నారు. నిబంధనలు అందరికీ సమానంగా అమలు చేయాలని కోరుతున్నారు.

విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ బారిన పడుతారని.. అంతేకాకుండా వివిధ రకాల రోగాలు వచ్చి మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ప్లాస్టిక్ వినియోగం మాత్రం యథేచ్ఛగా సాగుతూనే ఉన్నది. దీనికితోడు ప్లాస్టిక్ కవర్లలో చెత్తాచెదారాన్ని నింపి ఇష్టారీతిన చెరువులు, కుంటలు, డంపుయార్డుల్లో వేయడంతో.. వాటిని తిని మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. 20 మైక్రాన్ల కన్నా తక్కువగా ఉండే కవర్లను తయారు చేయవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ.. పరిశ్రమలు పట్టించుకోవడం లేదు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించిన వారికి రెండు వేల నుండి ఐదు వేల వరకు జరిమానా విధించాలి. విక్రయించిన వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ.. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతోనే వినియోగం పెరుగుతున్నదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ కవర్ల తయారీకి ప్రత్యామయంగా జ్యూట్ బ్యాగుల తయారీని ప్రభుత్వం ప్రోత్సహిస్తే బాగుంటుందని చెబుతున్నారు. ఏదిఏమైనా ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్‌ను స్వచ్ఛందంగా నిషేదించి.. పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించాలని కోరుతున్నారు.

భవిష్యత్‌లో చిరుధాన్యాలకే అధిక ప్రాధాన్యత

- ఐఐఎంఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ సంజన రెడ్డి
- ఘనంగా 23వ పాత పంటల జాతర ప్రారంభం

నవతెలంగాణ-జహీరాబాద్

రానున్న రోజుల్లో చిరుధాన్యాలకు అధిక ప్రాధాన్యత లభిస్తుందని ఐఐఎం ఆర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ సంజన రెడ్డి అన్నారు. జహీరాబాద్ డీడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో మొగుడంపల్లి మండలం జాంగార్పెలి తాండాలో శనివారం 23వ పాత పంటల జాతరను ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో హరిత విప్లవం తర్వాత ఒకే రకమైన పంటలను నాటడం మొదలైందన్నారు. దీంతో ఆహార భద్రతా ముప్పు ఉండబోదని ఆనాడు భావించారని.. అయితే అది నిజం కాలేదన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా పోషకాహార విలువలు తగ్గిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఆహార సమస్య







పెను సమస్యగా మారనుందన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది రైతులు, వివిధ సంస్థల వారు ఆహార ఉత్పత్తి ధాన్యాల కోసం రకరకాల ప్రయత్నాలు చేయాల్సిన పరిస్థితే ఇందుకు నిదర్శనమన్నారు. అందుకోసమనే ఐక్యరాజ్యసమితి కూడా ఈ ఏడాదిని(2023)ను చిరుధాన్యాల సంవత్సరంగా నామకరణం చేసిందన్నారు. డీడీఎస్ సంస్థ వారు గత 23 ఏండ్లుగా చిరుధాన్యాల సంరక్షణ కోసం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. నిరక్ష్యరాశులైన, అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలు ఆ సంఘంలో సభ్యులుగా ఉండి నేడు గ్రామీణ శాస్త్రవేత్తలుగా పేరుగాంచారన్నారు. అందులో భాగంగానే వారిని వివిధ దేశాల ప్రజలు, ప్రభుత్వాలు పిలిపించి వారి అనుభవాలను శాస్త్రవేత్తలకు పంచే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఆ సంస్థ డైరెక్టర్ పీవీ సతీష్ కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. చిరుధాన్యాల పంటలను సాగు చేయడంతో పాటు వాటి విత్తన సంరక్షణ కోసం సంఘం సభ్యులు చేపడుతున్న కృషిని మెచ్చుకున్నారు. ఇక్కడి వారి స్ఫూర్తితో.. ఎంతోమంది శాస్త్రవేత్తలు జహీరాబాద్ లాంటి మారుమూల ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేసి వివిధ రకాల పంటలను పండించేందుకు కృషి ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్‌శెట్టిలతోపాటు గ్రామస్తులు, వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు, ఈ జాతరను అధ్యయనం చేసేందుకు వివిధ దేశాలకు చెందిన యూనివర్సిటీ విద్యార్థినిలు, జాతర నిర్వాహకులు జయ శ్రీ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిరుధాన్యాలకు ఊరేగింపు నిర్వహించే ఎడ్లబండ్లకు పూజలు నిర్వహించి జాతరను ప్రారంభించారు.

అలరించిన బంజారా నృత్యాలు..

బంజారాలు తమ సాంప్రదాయ దుస్తులతో నృత్యాలు నిర్వహిస్తూ జాతరను స్వాగతం పలికారు. వారు చేసిన నృత్యాలను ఎంతగానో అలరించాయి. కాగా అక్కడి పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో జాతరలో పాల్గొని జాతర ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. డిడిఏ సంస్థ వారు నిర్వహించిన వివిధ రకాల పుస్తకాలను చదివి పంటల ప్రాముఖ్యతను, విత్తనాల పౌష్టికతను తెలుసుకున్నారు.



ఖేడ్‌లో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్ పట్టణంలోని స్థానిక షటిల్ గ్రౌండ్‌లో మిత్ర ఫౌండేషన్ అధ్వర్యంలో శనివారం జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా, కామారెడ్డి జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నారాయణఖేడ్ డీఎస్పీ బాలాజీ, సీఐ రామక్రిష్ణరెడ్డి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి, రెండో, మూడో బహుమతి నారాయణఖేడ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్రీడాకారులు ప్రవీణ్, రవి గౌడ్, రవి కుమార్, అబ్దుల్ సాజిద్, దేవిసింగ్, సాయిరాజ్ సాధించారు. అలాగే నాలుగవ బహుమతి సంగారెడ్డికి చెందిన రమేష్, దినేష్‌లకు ఖేడ్ సీఐ రామక్రిష్ణ రెడ్డి బహుమతులు అందజేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు భూమయ్య, పీఈటీ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మారుతి, మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రసాద్, యేవన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కి షీల్డ్‌లు స్పాన్సర్ చేసిన పద్మిని మెడికల్ ఏజెన్సీకి చెందిన లోకేష్ రెడ్డికి అందరూ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి రాజనర్సింహ పరామర్శ

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నక్క గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ.. ఆ కార్యకర్త ఇంటికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు వెంకట రెడ్డి, మహిపాల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జిన్నారం గులాబీ శ్రేణులు



నవతెలంగాణ-జిన్నారం

భోగి పర్వదినం సందర్భంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్‌లను శనివారం జిన్నారం మండలం గులాబీ శ్రేణులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు ఆది రామకృష్ణ, సోషల్ మీడియ అధ్యక్షులు నాయికోటి భీంరావు ,కార్మిక విభాగం అధ్యక్షులు ఆకుల నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి అర్కల మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గణేష్, బీసీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ ,విద్యార్థి విభాగం అధ్యక్షులు చిరుమణి వరుణ్ ముదిరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో భోగి పండుగను ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా కమిటీ సమావేశం సుందరయ్య భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్యం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు అతి తక్కువ వేతనం చెల్లిస్తున్నారన్నారు. ఆ జీతం కూడా 2, 3 నెలలు రాకపోవడంతో పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులంటే ప్రభుత్వానికి ఇంత చిన్న చూపా అని ప్రశ్నించారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని ఇతర సౌకర్యాలు సబ్బులు నూనెలు ఐడి కార్డులు అందరికీ అందజయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటం ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 8500లు చెల్లిస్తామని చెప్పినా.. అవికూడా అన్ని సక్రమంగా చెల్లించడం లేదన్నారు. మల్టీ పర్పస్ విధానంతో కార్మికులందరూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి రూ. 8500 వేతనం చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరారు. బిల్ కలెక్టంలకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, దశరథ్, నాయకులు కిష్టయ్య, వెంకటయ్య శంకర్, హనుమంతు, రాములు, మల్లేశం, సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాంజా దారం తగిలి యువకుడికి తీవ్రగాయాలు

- బైక్‌పై వెళ్తుండగా నుదిటికి తగిలిన దారం

నవతెలంగాణ-జోగిపేట



సంక్రాంతి సంబురాల్లో విషాదం చోటుచేసుకుంది. గాలిపటాలు ఎగరవేసేందుకు ఉపయోగించే మాంజా దారం నుదిటికి తగలడంతో ఓ యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ ఘటన జోగిపేట పట్టణంలో శనివారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రిక్షా కాలానికి చెందిన అస్లాం అనే యువకుడు బైక్‌పై స్థానిక పోచమ్మ దేవాల యం ముందు నుంచి వెళ్తున్నాడు. ఈ క్రమంలో పబ్బతి హనుమాన్ వద్దకు రాగానే ముఖానికి గాలి పటం మాంజాదారం తగిలి ంది. దీంతో ఆ యువకుడి ముఖం నుదుటి భాగంపై లోతు గా తెగి.. తీవ్ర రక్త స్రావమైంది. అతనిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు గాయం జరిగిన చోటులో కుట్లు వేసి చికిత్స చేసి పంపి ంచారు. కాగా మాంజా దారాల వాడొద్దని ఎంత చెబు తున్నా.. దొంగచాటుగా చలామణీ అవుతు న్నాయి. వీటితో ఎన్నో పక్షులు మృత్యువాత పడుతుండగా.. అక్కడడక్కడా ఇలా మను షులు కూడా ప్రమాదాల బారిన పడుతుండడం విచారకరం.

దుప్యానాయక్ కుటుంబానికి రూ.70100 సాయం

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మండలంలోని అబ్బేంద తండాకు చెందిన దుప్యానాయక్ అనే ఉపాధ్యాయుడు అకస్మాత్తుగా బైక్‌పై నుంచి కిందపడి మృతి చెందిన విషయం విధితమే. కాగా ఆ టీచర్ కుటుంబానికి చేయూతనివ్వాలనే బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం పిలుపు మేరకు బంజారా ఉద్యోగులు రూ.70,100 సేకరించి మృతుని కుటుంబానిక శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఈఎస్ఎస్ ఖేడ్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.మేఘ్య నాయక్, హరిసింగ్, ఉపాధ్యక్షులు కే.రాజ్‌కుమార్, గణపతి, ఏఎస్ఓ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.శివరాం, రతన్ సింగ్స్, నాగలిద్ద తాసిల్దార్ కిషన్, ఏఎస్ఐ లక్ష్మణ్, కల్హేర్ ఏఈ నారాయణ, బాబు నాయక్, సంఘం బాధ్యులు



శివరాం, గోపాల్ నాయక్ రవీందర్, చందర్, వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన ఏఐఎస్ఎస్‌డి బృందం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం ఎస్సై విజయ్ రావును జిన్నారం మండలం ఆల్ ఇండియా సంస్థ ప్రతినిధి బృందం శనివారం సన్మానించారు. ఇటీవల జిన్నారం నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న ఏర్పుల శ్రీనివాస్ తెలిపారు. జిన్నారం మండల వ్యాప్తంగా ప్రజలకు చట్టాల పైన అవగాహన కల్పిస్తూ పోలీస్ శాఖ తరపున సంపూర్ణ సహకారం అందించాలని కోరినట్లు చెప్పారు. అలాగే ఆపదలో వచ్చే పౌరుడికి చట్టం పైన సంపూర్ణమైన నమ్మకం కలిగే విధంగా పలు న్యాయ సదస్సులు ఏర్పాటు చేసి చట్టాల పైన అవగాహన కల్పించాలని సబ్ ఇన్‌స్పెక్టర్ విజయ రావుకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మండల అధ్యక్షులు జానకపేట రాజు, సాయిలు, కొంపల్లి కిషన్, ఏర్పుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరం..



నవ తెలంగాణ-హవేలీఘనాపూర్

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఒక వరమని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలోని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 30 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల పదివేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మెరుగైన వైద్యం కోసం లబ్ధిదారులకు నేరుగా చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సవిత శ్రీకాంత్, మైపాల్ రెడ్డి, యామిరెడ్డి, పేమీలి, బీఆర్ఎస్ మండల నాయకులు రాజు, గణపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్‌కు మాతృవియోగం

- ఎమ్మెల్యే పరామర్శ..



నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి మాజీ ఉపసర్పంచ్ కర్రే వెంకటేశం తల్లి శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శనివారం మండల కేంద్రంలోని వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించారు. వారికి మనోధైర్యం నింపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్ అనారోగ్యానికి గురై హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ స్వగృహానికి చేరుకున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణగౌడ్, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ తదితరులు ఉన్నారు.



హోం మంత్రిని కలిసిన దూదేకుల నూర్ భాషా సంఘం సభ్యులు

నవతెలంగాణ-నిజాంపేట

దూదేకుల నూర్ భాషా కులస్తులకు నామినేటెడ్ పదవులు కల్పించాలని జిల్లా దూదేకులనూర్ భాషా సంఘం అధ్యక్షులు అబ్దుల్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబా దులోని హెూం మంత్రి మహమ్మూద్ అలీని కలిసి విన్నవిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నుంచి దూదేకుల నూర్ భాషా కులస్తులకు అన్యాయం జరుగుతున్నదని.. వారికి న్యాయం చేయాలని కోరినట్టు తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దూదేకుల కులస్తులకు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు గుర్తు చేశామన్నారు. నామినేటెడ్ పదవులను కేటాయించి దూదే కుల కులస్తులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దూదేకుల నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షులు ఎండి ఇబ్రహీం, క్యాషియర్ ఎండి బాబు మియా, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీర్, మండల సెక్రెటరీ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో మెగా టౌన్‌షిప్



- పట్టణ విస్తరణపై సీఎం దృష్టి
- ఎకరం అసైన్డ్ భూమి ఇస్తే 600 గజాల స్థలం
- 1000 గజాలు కావాలంటున్న రైతులు
- భూదాన్ భూములపై అధికారుల దృష్టి
- 200 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్ పై కసరత్తు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మెగా టౌన్‌షిప్ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గ కేంద్ర మైన గజ్వేల్ పట్టణాన్ని విస్తరించాలని సీఎం ప్రత్యేక దృష్టిపెట్టినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2014 ఎన్నికల ముందే సీఎం కేసీఆర్ ఈ విషయాన్ని ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో టౌన్‌షిప్ కోసం ప్రభుత్వం ఆ దేశించడంతో అధికారులు భూదాన్ భూములపై దృష్టి పెట్టారు.

అందులో భాగంగానే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అసైన్డ్ భూములపై అధికారులు నిఘా వేశారు. 200 ఎకరాలను సేకరించాలని లక్ష్యం పెట్టుకొని ముందుకు వెళ్తున్నారు. గజ్వేల్ పట్టణ శివారులో ఉన్న పిడిచేడు రోడ్డు వైపు ఉన్న స్థలాలపై రెవెన్యూ అధికారులు నిఘా పెంచారు. హైదరాబాద్ సమీపంలో ఉన్న గజ్వేల్ పట్టణం మరింతగా విస్తరించి.. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతుంది. ఇందుకు సంబంధించి 180 మంది రైతులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. ఎకరం అసైన్ భూమి ఇస్తే 600 గజాల స్థలం ఇస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ.. రైతులు 1000 గజాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. భూమి సేకరించేందుకు రెవెన్యూ అధికారులు రంగంలో దిగారు. కాగా ఈ ప్రాజెక్టు గజ్వేల్, సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది. సిద్దిపేటలో ఇప్పటికే టౌన్‌షిప్స్ అవుతు న్నాయి. గజ్వేల్‌లో ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి. సిద్దిపేట కన్నా గజ్వేల్ హైదరాబాద్‌కు దగ్గర ఉండడంతో రెవెన్యూ అధికారులు, ప్రభుత్వం గజ్వేల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే గజ్వేల్ ఆర్డిఓ రైతులతో పలు సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు స్వీకరించి సిద్ధం చేసుకున్నారు.

మెగా టౌన్షిప్ వస్తే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధి మరింత విస్తరిస్తుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి చుట్టూ 22 కిలోమీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం ఇప్పటికే ఏర్పడగా దాదాపు 6 ప్లాట్లు 2,800 ఇండ్లతో కిలోమీటర్ల పట్టణం విస్తరించింది. ఉత్తరం వైపున టౌన్షిప్ ఏర్పాటు చేస్తే అన్ని వైపులా విస్తరిస్తుంది అని ప్రభుత్వం అంచలమేస్తుంది. కాగా దక్షిణ భాగంలో రైల్వే స్టేషన్ రావడంతో బ్రేక్ పాయింట్, గోడౌన్ నిర్మాణం చేపట్టనున్నారు. గజ్వేల్ పట్టణం నాలుగు వైపులా విస్తరిస్తే భవిష్యత్తులో కార్పొరేషన్, మున్సిపల్‌గా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే మున్సిపల్ అధికారులతో గత ఆరు నెలల క్రితమే సమావేశం నిర్వహించినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా గజ్వేల్ పట్టణంలో రేడియల్ రోడ్డులు పూర్తి చేస్తున్నారు.గజ్వేల్ పట్టణంలోని వర్గల్ కమాన్ నుండి పూర్తిచేసేందుకు కసరత్తు జరుగుతుంది. దాదాపు అన్ని రోడ్లు పూర్తి కావచ్చినప్పటికీ.. వర్గల్ కమాన్ రోడ్డు విస్తరణ పూర్తిస్థాయిలో నోచుకోలేదు. కొన్ని ఇండ్లు, కొంత రాజకీయ పలుకుబడితో ఈరోడ్డు విస్తరణముందుకు వెళ్లడం లేదు. ఈ విషయంపై మంత్రి హరీశ్‌రావు దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇది ఇలా ఉండగా గజ్వేల్ ప్రజ్ఞా పూర్ మున్సిపాల్టీలో కొంతవరకు రియల్ వ్యాపారం తగ్గినప్పటికీ ఈ పైలెట్ ప్రాజెక్టు వల్ల మళ్ళీ పెరిగే అవకాశం లేకపోలేదు. మున్సిపాలిటీ పరిధిలోని ఏ వైపు చూసినా ధరలు భగ్గుమంటున్నాయి. గజ్వేల్ పట్టణంలో ఒక గజం పదివేల వరకు గరిష్ఠంగా ఉంది. దీని మూలంగా పేదలు ఇంటి నిర్మాలకు దూరమవుతున్నారు.



కొండపోచమ్మ చల్లగా చూడమ్మ

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని తిగుల్ నర్సపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం శ్రీ కొండపొచమ్మ దేవాలయం. శనివారం అమ్మవారికి ఆలయ ప్రాంగణంలో సదరు పాతం వేశారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు ముందు రోజు భోగి పండుగ నాడు ఆనవాయితీగా సదరు పాతం వేసి అమ్మవారికి సమర్పిస్తారు. సంక్రాంతి తరువాత జాతర ప్రారంభం అవుతుంది. అంతరం ఎస్ఐ కష్ణమూర్తి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత రమేష్ ఆధ్వర్యంలో ఎస్ ఐ కష్ణమూర్తి విశేష వస్త్రంతో సన్మానించి ప్రసాదం అందజేశారు. కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్ సౌజన్యంతో తీసుకు వచ్చిన నూతన వస్త్రాలు అమ్మవారికి,పురోహితులకు ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు



.ఈసందర్భంగా ఎస్ ఐ కష్ణమూర్తి మాట్లాడుతూ కొండ పోచమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అందరికీ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. కొండ పోచమ్మ జాతర కు తెలంగాణ రాష్ట్ర నలుమూలతో పాటు ఇతర రాష్ట్రాల వారు అమ్మవారిని దర్శించుకుని వెళ్తుంటారు అని, కొండ పోచమ్మ జాతరలో పాల్గొనే వారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఇఓ మోహన్ రెడ్డి,ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి కనకయ్య ఎంపీటీసీ కావ్య దర్గయ్య,డైరెక్టర్లు గోలి సంతోష్,ఆర్కే శ్రీనివాస్, నరసింహ రెడ్డి,మాజీ చైర్మెన్ లక్ష్మీ నర్సింహ రెడ్డి మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ మనం ఫౌండేషన్ సభ్యులు ఉత్తనూరి సంపత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం



నవతెలంగాణ-తొగుట

ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు శనివారం మండలంలోని పెద్ద మాసానిపల్లి, ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, లింగాపూర్, కాన్గల్, గుడికందుల గ్రామాలలో రూ.1.25 లక్షల సొంత వ్యయంతో నిర్మించిన హైమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉప ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.స్వంత వ్యయం 6 గ్రామాలలో ఐ మాక్స్ లైట్లు ప్రారంభిం చామని చెప్పారు. మార్చి బడ్జెట్ అనంతరం మండలం లోని మిగతా గ్రామాలకు లైట్లు అంది స్తామని అన్నారు.సిద్దిపేట మండలం తడ్కపల్లి నుండి బండారు పల్లి,పెద్ద మసాన్ పల్లి,ఎల్లారెడ్డి పేట పేట వరకు 10 కిలో మీటర్ల రూ.224 లక్షలతో పాత రోడు ను తొలగించి నూతన రోడు ను నిర్మి స్తామన్నారు.ఈ నెల 27వ తేదీన రోడు నిర్మాణం పనులను ప్రారంభిస్తా మని పేర్కొన్నారు. వెంకట్రావు పేట నుండి లింగాపూర్,ముత్యంపేట మీదు గా సూరంపల్లి నూతన రోడు నిర్మాణం పను లు ప్రారంభమయ్యాన్నారు. ఇప్పటి వరకు మట్టి పనులు పూర్తి కావస్తున్నాయని,అనంతరం రెడ్ మిక్స్ తో నూతన రోడు నిర్మాణం పూర్తి అవు తుందని తెలిపారు. ఎల్లారెడ్డిపేట గ్రామం మధ్యలో నుండి11 కెవి విద్యుత్ లైన్ మార్చేందుకు రూ.3 లక్షల వ్యయం అవుతుందని శాఖ అధికారులు తెలిపారు. అందుకోసం నా నెల వేతనం రూ.1,50,000 ఇస్తున్నానని తెలిపారు. మిగతా వ్యయం గ్రామస్తులు సర్దు బాటు చేస్తే త్వరలోనే విద్యుత్ ఏఈ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. లింగాపూర్ గ్రామంలో పోచమ్మ దేవాలయం నిర్మా ణం కోసం రూ.50,000 గ్రామస్థులు ఇచ్చామని అన్నారు.మల్లన్నసాగర్ ప్రాజక్ట్ అదనపు టీఎంసీ ఓపెన్ కెనాల్ నిర్మాణంలో తుక్కపూర్,ఎల్లారెడ్డి పేట, గణపూర్, బండారుపల్లి గ్రామాల రైతులు పరిహారం అందేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ అభివద్ధి కోసం ఎల్లవేళలా పని చేస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు, తుక్కపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం,బీజేపీ సీనియర్ నాయకుడు విభీషన్ రెడ్డి,ఉప సర్పంచ్ లు ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఔరంగాబాద్ శివారులో గుర్తు తెలియని శవం లభ్యం

- నలుపురంగులోకి మారి.. గుర్తుపట్టడానికి వీలులేని వైనం

నవతెలంగాణ-హవేలీఘనపూర్

మండలంలోని ఔరంగాబాద్ తాండా శివారు ప్రాంతంలో శనివారం గుర్తు తెలియని శవం లభ్యమైంది. ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. శవాన్ని చూసిన కొందరు సమాచారం ఇవ్వడంతో సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని ఎస్సై పరిశీలి ంచారు. అనంతరం ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వగా క్లూస్ టీం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మృతుడు పూర్తిగా నలుపు రంగులోకి మారి గుర్తు పట్టలేని విధంగా ఉన్నదని ఎస్సై తెలిపారు. కాగా ఘటనా స్థలంలోనే శవ పంచనామ నిర్వహించి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

కాముని గోనయ్య సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కీర్తిశేషులు కాముని గోనయ్య మండల ప్రజలకు చేసిన సేవలు మరవలేనివని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ దేవేందర్రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గోమారంలో కాముని గోనయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోనయ్య విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోనయ్యకు ఏ పదవి లేకున్నా ప్రజల పక్షాన సమస్యలపై పోరాడి పరిష్కరించేందుకు ముందు వరుసలో ఉండి.. నియోజకవర్గంతో పాటు జిల్లాలోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించారన్నారు. బీసీ నాయకుడిగా ఉంటూ గంగపుత్ర సంఘానికి ఎంతో కృషి చేశారన్నారు. టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో చేరి చురుకైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడన్నారు. అలాంటి మహనీయులు మన మధ్య లేకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీటీసీ పబ్బమహేగుప్తా, జడ్పీ కోఆప్షన్ మన్సూర్, స్థానిక సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, ఆత్మకమిటీ చైర్మెన్ గొర్రె వెంకట్రెడ్డి, ఎంపీటీసీలు నర్సింహారెడ్డి, దశరథ, జాతీయ సేవారత్న అవార్డు గ్రహిత బండారి గంగాధర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, గోమారం సర్పంచి లావణ్య మాధవరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కాముని అనీల్, నగేశ్, గోనయ్య అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గోపాల్ గౌడ్



నవతెలంగాణ-మెదక్‌రూరల్

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ జర్నలిస్ట్, దిశ మెదక్ జిల్లా ప్రతినిధి గోపాల్ గౌడ్ నియమితులయ్యారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జాతీయ స్థాయి ప్లీనరీ సమావేశాల్లో ఆయన్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్‌గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామంలోనూ జర్నలిస్టులు నిర్బంధాలు ఎదు ర్కొన్నారన్నారు. త్యాగాలకు, జైలు జీవితాలకు సిద్ధపడ్డవారే జర్నలిస్టు వృత్తిని ఎంపిక చేసుకుంటారన్నారు. నేడు జర్నలిజం అనేక అటుపోట్లను ఎదుర్కొని మనుగడ సాగిస్తుం దన్నారు. ధార్మిక, జాతి, భాషా, ప్రాంతం ఆధార ంగా దేశాన్ని విడదుసేందుకు కొన్ని శక్తులు కుట్రలు పన్నుతు న్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను ఒక్కొక్కటిగా కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మరేగొంతు వినబడకుండా మోడీ సర్కారు కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. జర్నలిస్టులకు వేతన బోర్డు, జాతీయ స్థాయిలో చట్టాలు అవసరమన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన ఐజేయూ జాతీయ అధ్యక్షులు వినోద్ కోహ్లీ, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్, టీయుడ బ్ల్యాజె(హెచ్143) రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అల్లం నారాయణ, మారుతి సాగర్, ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విష్ణువర్ధన్‌రెడ్డి, యాదగిరి గౌడ్, మెదక్ జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-కౌడిపల్లి

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కౌడిపల్లి మండలం నాగసా న్పల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో శనివారం జరిగి ంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం గాజురెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద మల్లేశం (37) తన బైక్ పై హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. ఈ క్రమంలో నాగసాన్పల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



బసవేశ్వరుడు చూపిన బాటలో నడుచుకోవాలి

నవతెలంగాణ-రేగోడు

వీరశైవ లింగాయతులు అందరు బసవేశ్వర చూపిన బాటలో నడుచుకోవాలని వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప అన్నారు. శనివారం మకర సంక్రాంతి పండగ సందర్భంగా రేగోడు లోని బసవేశ్వర విగ్రహానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరశైవ లింగాయత్ అందరు బసవేశ్వరడు చూపిన మార్గం లో నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయతులు చంద్రమోహన్, సుభాష్, ఆదర్శ్, సిద్ధప్ప ,బసవరాజ్, మల్లికార్జున్, హనుమంతు , శ్రీకాంత్, సంతోష్, గుంతసేను వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకుడు రవి ప్రసాద్‌కు డాక్టరేట్

- వచ్చేనెల 28న ప్రదానం
- గతంలోనూ 6 సార్లు కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డులు
- చిలిఫిచెడ్ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తూనే.. సామాజిక సేవ



నవతెలంగాణ-చిలిఫిచెడ్

చిలిఫిచెడ్ మండల సర్వేయర్ గుంటంబొట్ల రవి ప్రసాద్ మరో అరుదైన గౌరవాన్ని పొందనున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి వేదిక్ కల్చరల్ రిసెర్చ్ యూని వర్శిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో వారు రవి ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందించనున్నారు. ఫిబ్ర వరి 28న ఈ గౌరవాన్ని ఆయన అందుకోబోతున్నారు. కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామానికి చెందిన రవి ప్రసాద్ చిలిపిచెడ్ మండల సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఓ పక్క విధులు నిర్వహిస్తూనే మరో పక్క వివిధ సామాజిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మాల్లో పాల్గొంటున్నారు. గత 16 ఏండ్లుగా ఆయన చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఆసియా వేదిక్ కల్చ రల్ రిసెర్చ్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. తమిళనాడులోని హెూసూరులో వచ్చేనెల 28న ఈడాక్టరేట్‌ను ఆయనకు ఇవ్వనున్నట్టు యూనివర్సిటీ కో ఆర్డినేటర్ మరియు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మెన్ లయన్ డాక్టర్ అకుల రమేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కన్ఫర్మేషన్ లేటర్‌ను రవి ప్రసాద్‌కు పంపించారు. కాగా వివిధ సామాజిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో తను చేసిన సేవను గుర్తించి, లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఈ గౌరవ డాక్టరేట్‌కు సిఫార్సు చేసినట్టు రవి ప్రసాద్ అన్నారు. ఈ డాక్టరేట్‌తో తనపై మరింత సామాజిక, బాధ్యత పెరిగాయన్నారు.

విచ్చలవిడిగా చెట్లు నరికివేత

- పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు
- తరిగిపోతున్న వృక్ష సంపద



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ మండల పరిధిలో రోజుకు పది నుంచి 15 గ్రామాల్లో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద వృక్షాలను నరికివేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. పుల్కల్ ఉమ్మడి మండలంలో ఈ దందా జోరుగా సాగుతోంది. ఈ విషయాన్ని పలుమార్లు ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చెట్లను నరికే వ్యక్తుల వద్ద, దళారుల వద్ద మామూళ్లు తీసుకుని వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఊరిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పదేపదే చెబుతున్నా గ్రామాలలో వృక్షాలను నరకడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో చెట్టు కనుమరుగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు వాపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే అన్ని గ్రామాల ప్రజలు ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు.





ఆత్మ రక్షణకు కరాటే ఎంతో ముఖ్యం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ చిన్న నాటినుండే కరాటేలో ప్రావీణ్యం సాధించాలని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలో శనివారం రోజు కరాటే పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీల్లో విజేతలైన వారికి జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ స్థానిక క్యాంపు కార్యాలయంలో బహుమతులను అందజేయడంతో పాటు వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ కోసం కరాటేను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, సాయిరాంగౌడ్, బండి నరేందర్‌గౌడ్, కరాటే మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-తొగుట

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవునూరి పోచయ్య అన్నారు. శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో యువకులను వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సిరినేని గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు.క్రీడల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి,మెమోంటోలు సర్పంచ్ తో కలిసి అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంట రవీందర్,ఆర్గనైజర్ ప్రవీణ్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై నుంచి బియ్యం అక్రమ రవాణా





నవ తెలంగాణ-మిరు దొడ్డి

మిడిదొడ్డి మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం నుంచి బియ్యం అక్రమ రవాణా జరిగినప్పటికీ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. సివిల్ సప్లై నుంచి అక్రమంగా బియాన్ని డీలర్లకు కాకుండా రైస్ మిల్లులకు సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గత 33 నెల నుంచి 29 షాపులో సుమారుగా 786 క్వింటాళ్ల 30 కిలోల బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు కాజేశారని డీలర్ల సంఘం అధ్యక్షులు నాగభూషణం ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై ఇన్చార్జ్ అధికారిని వెంటనే తీసేసి వేరే అధికారిని నియమించి డీలర్లకు, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు ఉచిత బియ్యాన్ని అందజేయాలనే ఉద్దేశంతో పంపిణీ చేస్తుంటే మిడిదొడ్డి మండలం ఎమ్మెస్ పాయింట్ మాత్రం అవినీతికి అడ్డగా మారిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో డీలర్ల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఆటోను కారు ఢీకొట్టడంతో పలువురికి గాయాలు





నవతెలంగాణ-తొగుట

ఆటోను కారు బలంగా ఢీ కొట్టడంతో పలువురికి గాయాల పాలైన సంఘటన మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కర్ణాకర్‌రెడ్డి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చందాపూర్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న ఆటోను ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో సిద్దిపేట వైపు నుంచి వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. చందాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆత్మ కూరి ఆంజనేయులు, ప్రయాణికులు బెజగామ పోచయ్య, బెజగామ రాజవ్వ,కొల్గురు గ్రామానికి చెందిన బండారి లక్ష్మి, వారి కొడుకు ప్రభాస్,ఎల్లా రెడ్డిపేట గ్రామానికి చెందిన కనికి లక్ష్మి,మన్నే భాగ య్యలకు గాయాలయ్యాయి. వారిని వెంటనే 108 అంబులెన్స్ లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చందాపూర్ గ్రామానికి చెందిన బెజగామ రాజు తండ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కారు నడుపుతున్న నారాయణరావుపేట గ్రామానికి చెందిన సాయి అనే వ్యక్తి పై కేసు నమో దు చేసి పరిశోధన ప్రారంభించామని యెస్ఐ తెలిపారు.

ఉరేసుకుని ఒకరి మృతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో వ్యవసాయ బావి వద్ద ఉరేసుకుని ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పొట్లపల్లి గ్రామంలో మౌటం సంపత్(42) అదే గ్రామానికి చెందిన మరో మహిళతో సంపత్ వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో భార్యాభర్తలకు గొడవలు జరిగాయి. సంపత్ భార్య గత కొంతకాలంగా పుట్టింటి లో ఉంటోంది. ఇటీవల భార్యాభర్తల మధ్య వళ్లీ వివాదాలు చోటు చేసుకున్నాయి. తీవ్ర మస్థాపానికి గురైన సంపత్ వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్వాడీ-2లో సామూహిక సీమంతాలు



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేపూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో గల అంగన్వాడీ 2 కేంద్రంలో శనివారం బాలింతలకు సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా, ఆయుర్వేదిక్ డాక్టర్ దీపాంజలి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాన్నారు. మాతా శిశు ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా కేసీఆర్ కిట్టు, అంగన్వాడీ సెంటర్లో పోషకాహార పదార్థాలు, పోషకాలు కలిగిన ఆహారం అందిస్తూ తల్లీ పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారన్నారు. ఆశావర్కర్ల తో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లా మంత్రి హరీశ్‌రావు రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా అనేక ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. బాలింతలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయిన తరువాత 102 వాహనంలో ఇంటి వద్ద దించి వారి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ కవిత, ఆయా నాగమణి పలువురు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం





నవతెలంగాణ-రాయపోల్

ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమైన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన తలారి రాజేందర్, తలారి అంజయ్య ఇద్దరు అన్నదమ్ములు కేవలం వ్యవసాయం మీద ఆధారపడి ఆరు కాలం కష్టపడి పంటలు పండించుకుంటున్నారు. వానా కాలంలో పండిన వరి పంట పూర్తవ్వగా పశువుల మేత కోసం ఇద్దరు రైతులు ఇంటిదగ్గర గడ్డివాము పెట్టుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గడ్డివాములు ప్రమాదవశాత్తు కాలిపోయాయి. రైతులు తమ పశువుల మేత కోసం 10 ట్రాక్టర్ల గడ్డిని నిలువ చేసుకోగా ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. స్థానికులు చూసి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చారు. మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. పశువుల మేత కోసం నిలువ చేసిన పశుగ్రాసం పూర్తిగా దగ్ధం కావడంతో తలారి రాజేందర్, తలారి అంజయ్య ఇద్దరు రైతులు బోరున విలపించారు.తమ పశువులకు మేత కోసం ఎలాంటి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డివాము విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని మళ్లీ కొనుగోలు చేద్దామన్నా గాని పశుగ్రాసం దొరకని పరిస్థితి ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆహ్వానం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డిను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ గ్రేస్ బాల్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రికను శనివారం గజ్వేల్ లోని మినీ సీఎం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారికి అందజేసి ఆహ్వానించమన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాచర్ల నరేష్ రాజకీయాల్లో మంచి గుర్తింపు తెచ్చుకుని చాట్ల పల్లి గ్రామంలో పెళ్లి కూతుళ్లకు స్వంత ఖర్చు తో పుస్తే మట్టెలు అందజేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి నిరంతరం శ్రమిస్తూ ప్రజల్లో ఆదరణ పొందుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీనివాస్, కళ్యాణ్ కిషోర్,గౌస్, సాయి, అలీరాజ్, నవీన్, రమేష్, ఎలందర్, సాయికుమార్, భాను, తదితరులు పాల్గొన్నారు.

మట్టిదారులు ఇక బీటీ రోడ్లు



బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.10.94 కోట్లు మంజూరు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్ల 94 లక్షల నిధులు మంజూరైనట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి మట్టి రోడ్లుగా ఉన్న నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో మట్టి రోడ్లకు మహర్దశ రానుందన్నారు. మట్టి రోడ్లన్నీ బీటీ రోడ్లుగా మారనున్నాయని చెప్పారు.గ్రామాల వారీగా బిటి రోడ్ల మంజూరు వివరాలు.నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామం నుండి సిద్దన్నపేట గ్రామం వరకు 4.6 కిలోమీటర్లు వెళ్ళే దారి ఏళ్ల తరబడి మట్టి రోడ్డుగా ఉంది. ఈ రోడ్డులో అధిక శాతం రైతులు ప్రయాణించే ఈ రోడ్డు బీటీ రోడ్డుగా మారనుంది. బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్ల 40 లక్షలు మంజూరైయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణమైతే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలియ జేశారు.మగ్దుంపూర్ గ్రామం నుండి వెంకటాపూర్ గ్రామం మీదుగా అప్పలాయ చెరువు గ్రామం వరకు 3.4 కిలో మీటర్లు రోడ్డు వేయనున్నారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్ల 88 లక్షలు మంజూరైయ్యాయి. నాగరాజు పల్లి గ్రామం నుండి ఖానాపూర్ గ్రామం గుండా మాచిరెడ్డిపల్లి గ్రామం వరకు 2.4 కిలో మీటర్లు ఉన్న మట్టి రోడ్డు బీటీ రోడ్డు గా మారనుంది. ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 1 కోటి 93 లక్షల రూపాయలు మంజూరైయ్యాయి.అక్కెనపల్లి గ్రామం మోడల్ స్కూల్ నుండి సీతారాంపల్లి గ్రామం వరకు 1.4 కిలో మీటర్లు ఉన్న మట్టి రోడ్డు బిటి రోడ్డు గా మారనుంది బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 1 కోటి 33 లక్షల రూపాయలు మంజూరైయ్యాయి. ఆర్‌అండ్ బీ రోడ్డు హుస్నాబాద్ రోడ్డు పక్కన ఉన్న స్మశాన వాటిక నుండి పాలమాకుల గ్రామం వరకు 0.4 కిలో మీటర్లు ఉన్న మట్టి రోడ్డు బీటీ రోడ్డుగా మారనుంది.ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 39 లక్షల రూపాయలు మంజూరైయ్యాయి. ఈ సందర్భంగా త్వరితగతిన పనుల టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టి అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

సీఎంఆర్ వరంలాంటిది



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎంఆర్‌ఎఫ్‌తో ఆదుకుంటున్నట్టు జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్త పేర్కొన్నారు. మండలంలోని పర్కిబండ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేయడంతో పాటు గ్రామంలో ఇటీవల మృతి చెందిన మరో నలుగురు కుటుంబాలకు తన స్వంత నిధులను మృతుల కుటుంబాలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మృతి చెందిన నాలుగు కుటుంబాలకు జడ్పీటిసి పబ్బ మహేష్‌గుప్త తన స్వంత నిధుల నుండి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలు మన్నె మాధవి భర్త మన్నె నవీన్, ఠాకూర్ రాంసింగ్ భార్య అంజురాణి, డప్పు ప్రమీల కొడుకు డప్పు శ్రీనివాస్, మహ్మద్ మున్వర్ భార్య తబుసంలకు శివ్వంపేట ఎంపీటిసి పబ్బ మహేష్‌గుప్త తన స్వంత నిధుల నుండి ఒక్కొరికి 5 వేల చొప్పున ఇరవై వేల రూపాయలను ఆయన నాయకులు మంచ శ్రీరాంతో కలిసి శనివారం రోజు బాదితులకు అందజశారు. ఈ సందర్భంగా మహేష్‌గుప్త బాధిత కుటుంబాలను ఓదార్చారు. అనంతరం గతంలో సీఎంఆర్‌ఎఫ్ పొందాలంటే ఎన్నో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని కానీ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపెందర్‌రెడ్డి, మంచ నర్సింలు, యేశం రాములు, అర్జున్, రవి, అంజనేయులు, ప్రభాకర్‌రావ్, అశోక్, శ్రీశైలం, బాలక్రిష్ణ, ప్రవీణ్, సిద్దిరాంలు,, ఎల్లం, రమేష్, భాస్కర్, నవీన్‌తో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం: దుబ్బాక ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

గత యేడాది కారు ప్రమాదంలో చిక్కుకున్న తల్లీ కొడుకును కాపాడబోయి ఎనగుర్తి గ్రామానికి చెందిన బండకాడి నర్సింలు మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఆ కుటుంబానికి దుబ్బాక ఎమ్మెల్యే గతేడాది రూ.50 వేల నగదు అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం శనివారం క్యాంపు కార్యాలయంలో మితగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. అక్బర్‌పేట భూంపల్లి (దుబ్బాక) మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన బండకాడి నర్సింలు గతేడాది చిట్టాపూర్ గ్రామం వద్ద బాధితులను రక్షించబోయి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు గతంలో అండగా నిలబడతానని చెప్పిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు తన మానవత్వం నిరూపించుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే రూ.50 వేలు అందజేసిన ఎమ్మెల్యే రఘునందన్ రావు కు నేడు మిగతా 50 వేలు బాధిత కుటుంబానికి అందజేయడంతో ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కు నర్సింలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సింలు కూతురు ఉన్నత చదువులకు అన్ని విధాలుగా అండగా ఉండి తన సొంత ఖర్చులతో చదివిపిస్తానని గతంలో హామీ ఇచ్చిన మేరకు బీఎస్సి నర్సింగ్ వరకు ఆ అమ్మాయిని చదివిపిస్తానని చెప్పారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

బజాజ్ ఫైనాన్స్ అప్పు కట్టాలని వేధింపులు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వడ్డపల్లి గ్రామానికి చెందిన మన్నే శివ(21) వ్యవసాయ కూలి చేసుకుంటూ జనం సాగిస్తుంటారు. వీరి అవసరం నిమిత్తం సంవత్సరం కిందట గజ్వేల్ బజాజ్ ఫైనాన్స్‌లో రూ.99 వేలు అప్పుగా తీసుకున్నారు.. ప్రతినెలా రూ.6 వేల చొప్పున కిస్తీ కడుతున్నారు. జనవరి నెల కట్టాల్సిన కిస్తీ ఆర్థిక పరిస్థితి బాగోలేక కట్టలేకపోయారు. బజాజ్ ఫైనాన్స్ వాళ్లు వడ్డేపల్లి గ్రామంలోని వారి ఇంటికి వచ్చి కచ్చితంగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం వరకు ఎట్టి పరిస్థితిలో డబ్బులు చెల్లించాలని వెళ్లిపోయారు. సాయంత్రం శివకు 38 సార్లు ఫోన్ చేసి డబ్బులు కట్టాలని డిమాండ్ చేశారు. డబ్బులు కట్టలేని పరిస్థితిలో శివ పరువు పోతుందని ఆలోచించి తీవ్ర మనస్థాపానికి గురై వారి ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శివ తల్లి లక్ష్మి, తమ్ముడు శ్రీకాంత్ హైదరాబాదులో నివాసం ఉంటారు. వారు వచ్చి చూసేసరికి శివ దూలానికి వేలాడుతూ విగతజీవిగా మిగిలిపోయాడు. పోలీసులకు సమాచారం అందించడంతో మృతిదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గజ్వేల్ బజాజ్ ఫైనాన్స్ వాళ్ల వేధింపుల వలన నా కుమారుడు శివ ఆత్మహత్య చేసుకున్నాడని, చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని తల్లి మన్నే లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో ప్రభుత్వం అభివృద్ధి , సంక్షేమ రంగంలో వృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయన్నారు. జిల్లాలో గోదావరి జలాలతో పసిడి పంటలు పండి, సాగు పరిడవిల్లిందన్నారు. రైతుల ఇంటా నిత్యం కొత్త కాంతులు చూడలన్నదే సీఎం కేసీఆర్ , బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్యం అన్నారు. భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు. ప్రజలందరికి శుభం చేకూరాలని , ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

రేపు క్రికెట్ పోటీలు

తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ఈ నెల 16 నుండి ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి క్రికెట్, గ్రేస్ బాల్ పోటీల్లో ఉత్సవాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ లో సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ప్రతాప్ రెడ్డికి జగదేవపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ గుప్తా ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచి కార్యక్రమాన్ని తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. చాట్లపల్లి సర్పంచ్ రాచర్ల నరేష్ రాజకీయాల్లో మంచి గుర్తింపు తెచ్చుకుని చాట్ల పల్లి గ్రామంలో పెళ్ళి కూతుళ్లకు స్వంత ఖర్చు తో పుస్తే మట్టెలు అందజేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారని ఆయన పేర్కొన్నారు. నిరంతరం శ్రమిస్తూ ప్రజల్లో ఆదరణ పొందుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీనివాస్, కళ్యాణ్ కిషోర్,గౌస్,సాయి, అలీరాజ్, నవీన్, రమేష్, ఎలందర్, సాయికుమార్, భాను, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని మార్కండేయ, హనుమాన్ దేవాలయ ఆవరణలో పద్మశాలీ పట్టణ అధ్యక్షులు దూడం వెంకటేశం, యువజన సంఘం అధ్యక్షులు ఆడెపు మహేష్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పద్మశాలీ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను కుల సభ్యులతో కలిసి సిద్దిపేట జిల్లా పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు చంద్రయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి మలిపెద్ది వెంకటేశం, కోశాధికారి నాగుల వెంకటేశం,పీఆర్‌ఓ గోనె కిషన్ రావు,కౌన్సిలర్ ఆడెపు నరేందర్, కూడిక్యాల నరేష్,యువజన సంఘం పట్టణ కార్యదర్శి గోనె శివకుమార్, కోశాధికారి ఆడెపు శంకర్,గోనె బిక్షపతి,పేర్ల నరహరి,మలిపెద్ది సంతోష్,ఇప్పకాయల శ్రీను,శ్రీనివాస్ సిరుముల్ల రవీందర్ పాల్గొన్నారు.

మేకల కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణ ప్రాంత క్రీడకారులకు అవకాశాలు కల్పిస్తే రాష్టస్థాయిలో రాణిస్తారని బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు, సేవా రత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. శనివారం మండలంలోని పాములపర్తి గ్రామంలో వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలన్నారు.వాలీబాల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి బాలరాజు జట్టుకు రూ,,2500 ,ద్వితీయ బహుమతి ప్రభాకర్ జట్టుకురూ,, 1500 నగదును అందజేశారు.అనంతరం క్రీడాకారులకు వాలీబాల్ ,క్రికెట్ కిట్లను ను అందజేశారు. పాములపర్తి గ్రామ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, ఉప సర్పంచ్ పద్మనర్సింలు, మల్లేశ్ ముదిరాజ్, అజయ్ పటేల్, బీసీ రత్న అవార్డు గ్రహీత రాగుల రాజు ముదిరాజ్, జగదేవపూర్ మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, రొయ్యల కరుణాకర్, పిట్టల నర్సింలు, శ్రీపతి శ్రీకాంత్, యువజన ప్రధాన కార్యదర్శులు తీగుల బాలకిషన్, చెక్కల పరమేశ్వర్, దాసు, భరత్, మండల సోషల్ మీడియా నర్సింలు, బాలు తదితరులున్నారు.

పంటకు బలం.. రైతులకు వరం ఇఫ్కో

- అర లీటర్ నానో సీసాలో బస్తా ఎరువు
- ఆధునిక వ్యవసాయానికి నాంది నానో యూరియా, డీఏపీ
- నానోతో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గుదల

నవతెలంగాణ-బెజ్జంకి

పెట్టుబడులు పెరుగుతున్న దృష్ట్యా రైతులకు వెన్నుదన్నుగా నిలువాలనే గొప్ప సంకల్పంతో భారత రైతుల ఎరువుల సహకార సంస్థ (ఇఫ్కో) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని రకాల పంటలకు ఒకే రకమైన ఎరువును వినియోగించేలా ద్రవాధారితమైన నానో యూరియా, సాగరిక, డీఏపీ ఎరువులను విప్లవాత్మకంగా రూపొందించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. వాతావరణ మార్పులతో పంటలపై ఆశించే తెగుల్లపై పోరాడుతూ స్థిరమైన వ్యవసాయ ప్రోత్సాహానికి ఇఫ్కో రూపొందించిన 'నానో యూరియా, సాగరిక, డీఏపీ' పేరు ప్రఖ్యాతలు గడిస్తున్నాయి. గతంలో యూరియా, డీఏపీ బస్తాల రూపంలో రైతులకు అందుబాటులో ఉండేది. నేడు అరలీటర్ సీసా రూపంలో 50 కిలోల బస్తా యూరియా, డీఏపీ అందుబాటులోకి వచ్చింది. పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణంలో సంభవించే మార్పులను ఎదుర్కొంటూ భూమిలోని పోషకాలకు నష్టవాటిల్లకుండా పత్ర రంధ్రాల ద్వారా చెట్టుకు ఎరువుగా పనిచేస్తూ పంటలకు బలంగా.. రైతులకు వరంగా 'ఇఫ్కో' నానో ఎరువులు రూపొందించాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. యూరియాలో రంగంలో నానో యూరియా సరికొత్త ఆవిష్కరణకు నాందిగా విజయపరంపర సాధిస్తోందని పలువురు రైతులు చెబుతున్నారు.

నానో ఎరువుల ప్రత్యేకత

సూక్ష్మ ఆధారిత పత్రరంధ్రాల ద్వారా పంట మొక్కలకు నత్రజనిని అందిస్తుంది. వ్యవసాయానికి సహాయపడే ఉత్పత్తి నానో ఎరువులు వాతావరణ మార్పులను చక్కగా ఎదుర్కోవడంలో రైతులకు సహాయపడే నమ్మకమైన ఉత్పత్తిగా నిలిచింది. నానో యూరియా ఎరువుగా మొక్కల పోషక అవసరాలను తీరుస్తుంది. నానో ఎరువులు 20-50 ఎన్ఎం అంతకంటే ఎక్కువ ఉపరితల వైశాల్యం కలిగి మొక్కకు కావాల్సిన కణ పరిమాణం కలిగి ఉన్నకారణంగా మొక్కలకు అందుబాటులో ఉంటుంది. (1 మిమీ ప్రిల్ కంటే 10,000 రెట్లు), కణాల సంఖ్య (1 మిమీ ప్రిల్ కంటే 55,000 నైట్రోజన్ కణాలు). దీని వలన నానో ఎరువులు చేతికి వచ్చే పంట లభ్యతను 80 శాతం కంటే ఎక్కువ పెంచుతుంది. ఫలితంగా అధిక పోషక వినియోగ సామర్థ్యం సాధ్యం చేస్తుంది. వాతావరణంలో జరిగే మార్పులకు కారణమయ్యే వాటిని ఎదుర్కొంటూ పోషకాల నష్టాన్ని తగ్గిస్తుంది. పర్యావరణ పరిరక్షణలో తన పాత్రను పోషించటంలో నానో ఎరువులు ముందుంటాయి.

రైతులకు వరం నానో యూరియా, డీఏపీ

కొన్ని ఏండ్ల క్రితం పంటలకు వినియోగించే ఎరువులు గుళికల రూపంలో బస్తాల్లో లభించేవి. వీటీ వల్ల భూమి నుంచి వేర్ల ద్వారా మొక్కలకు పోషకాలందేవి. గుళికల ద్వారా అందించిన ఎరువు మోతాదులో హెచ్చుతగ్గులుగా వినియోగించడంతో మొక్కలపై ప్రభావం పడుతుండేది. నానో యూరియా, డీఏపీ వల్ల రైతులకు రవాణాతో పాటు డ్రోన్ పరికరం ద్వారా శులభంగా పిచికారీ చేసే ప్రక్రియ అందుబాటులోకి వచ్చింది. దీంతో రైతులకు రవాణా, కూలీల ఖర్చులతో పాటు వినియోగించడంలో ఉపశమనం కలుగుతోంది. రైతులకు వరంగా నానో యూరియా, డీఏపీ నేడు అందుబాటులోకి రావడం విప్లవాత్మకమైన వ్యవసాయరంగానికి శుభపరిణామం.



- చంద్రబాబు నాయుడు, ఇఫ్కో జిల్లా మేనేజర్